

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 14 సెప్టెంబర్ 2024 పేజీలు : 04


# విజేతలుగా రేణుశ్రీ, యజ్ఞశ్రీ

- రాష్ట్రస్థాయి టోర్నీ నిర్వహణ అభినందనీయం
- సరదాగా బ్యాడ్మింటన్ ఆడిన మంత్రి సవిత





మంత్రి సవితమ్మమంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న యజ్ఞశ్రీ , సరదాగా బ్యాడ్మింటన్ ఆడుతున్న మంత్రి

**హిందూపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ హిందూపురంలో జరగడం ఎంతో అభినందనీయమని టోర్నీ నిర్వాహకులను రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ ప్రశంసించారు. పట్టణంలోని శ్రీపద్మావతి రాందాస్, మంజునాథ్ ఇండోర్ స్టేడియంలలో మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించగా శుక్రవారంతో ముగిశాయి. విజయనగరంకు చెందిన రేణుశ్రీ, హిందూపురంకు చెందిన అశ్విని, డిఆర్ వెంకటేష్ దంపతుల కుమార్తె యజ్ఞశ్రీ రాష్ట్ర బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ విజేతలుగా నిలిచారు. బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు డిఆర్ వెంకటేష్, షఫీ, కార్యదర్శి జయకుమార్, తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై కొద్దిసేపు సరదాగా క్రీడాకారులతో కలిసి బ్యాడ్మింటన్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ బాల బాలికలు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ఎంతో హర్షనీయమన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి ఇక్కడ టోర్నీలో పాల్గొనేందుకు క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా రావడం ఆదర్శనీయమన్నారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా వుందని ప్రకటించారు. తదుపరి గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లను, పతకాలను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అంకమ్మచౌదరి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బుగ్గయ్యచౌదరి, ఎస్‌పిఆర్ అకాడమీ వ్యవస్థాపకులు వై.పద్మావతి రాందాస్, టిడిపి నాయకులు పామిశెట్టి శేఖర్, క్రీడాకారులు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# కోలాహలంగా గణేష్ నిమజ్జనోత్సవం

- వేడుకలకు భారీ జనసందోహం



నిమజ్జనానికి తరలుతున్న గరిడి గణేష్



వేడుకల్లో భారీ జనసందోహం

**హిందూపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
ప్రథమ పూజ్యుడు శ్రీగణేశుని నిమజ్జనోత్సవం వేడుకలు హిందూపురంలో శుక్రవారం అంగరంగవైభవంగా జరిగాయి. వినాయకచవితి రోజు నుండి 7 రోజుల పాటు హిందూపురం పరిసర ప్రాంతాల్లో వందలాది గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ముదిరెడ్డిపల్లి, సడ్లపల్లి, కొల్లకుంట, మోత్కుపల్లి, తదితర గ్రామాల్లో నిమజ్జనం జరగగా పట్టణంలో ఏర్పాటు చేసిన 200కుపైగా వున్న విగ్రహాలను శుక్రవారం నిమజ్జనం చేశారు. అయితే ఈసారి కూడా రాత్రిలోపుగా నిర్వహించాలన్న అధికారుల ప్రయత్నాలు ఫలించలేదు. గత ఏడాదిలాగా ఈ సారి కూడా ఆలస్యంగా విగ్రహాలు ఊరేగింపులోకి రావడంతో ప్రజల్లో కొంత నిరాశ వ్యక్తమయింది. డిజెల హోరు, గణేష్ మహారాజ్‌కు జై అన్న నినాదాలు మిన్నంటాయి. ఆనందంతో యువకులు కేరింతలు కొడుతూ నృత్యం చేశారు. గరిడి గణేష్, వాల్మీకి సేవా సమితి, వల్లభా గణపతి, బాపూజీ నగర్, ముక్కిడిపేట, పరశురామ నింకంపల్లి, త్యాగరాజునగర్, మేలాపురం, తదితర చోట్ల ఏర్పాటు చేసిన భారీ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జిల్లా ఎస్‌పి రత్న స్వయంగా రెండు రోజులు ఇక్కడే మకాం వేసి పర్యవేక్షించారు. డిఐజి డాక్టర్ షీమోషు కూడా విచ్చేసి కోనేరు వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. డిఎస్‌పి మహేష్, సిఐలు రాజగోపాలనాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్ధన్, తదితర అధికారులు, సిబ్బంది పెద్దఎత్తున భద్రత ఏర్పాట్లలో పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఐజి, ఎస్‌పి

# వ్యవసాయ అధికారులంతా గ్రామాల బాట పట్టాలి

- ప్రతి ఒక్కరైతుకు పార్టీలకు అతీతంగా ఈ క్రాప్ నమోదు కావాలి - వ్యవసాయాధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం



వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో**
వచ్చే మూడు రోజుల పాటు ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులందరూ గ్రామాల్లో వుండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో రెండు జిల్లాల వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, ఇతర ముఖ్య అధికారులతో ఆమె సమావేశమయ్యారు. జిల్లాలో పంటల పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో వర్షాలు సరిగా కురువక వేరుశనగ, కంది, ఆముదం వంటి పంటలను రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి రైతుకు పంట నమోదు అన్నది చాలా ముఖ్యమన్నారు. పార్టీలకు అతీతంగా రైతులు సాగుచేసిన పంటకు ఈ క్రాప్ నమోదు కావాలని ఆమె స్పష్టంగా ఆదేశించారు. వ్యవసాయాధికారులు గ్రామాల్లో రైతుల పొలాలను సందర్శించాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా వుంటే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఈ సమావేశంలో రెండు జిల్లాల వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, ఉపసంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయశాఖ అధికారులు, నియోజకవర్గం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మానవతా విలువలను పెంపొందించిన ప్రజలు

- వరద బాధితులకు రూ,లక్ష నగదు,600 క్వింటాలు బియ్యం
- నేను సైతం అంటూ రూ,5 లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



బియ్యంను తరలించే వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**పామిడి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకుని అపదలో ఉన్నవారికి సహాయ సహకారాలను అందించాలని, విజయవాడ వరద బాధితులకు మం డల ప్రజలు లక్ష నగదు, 600 క్వింటాలు బియ్యంను అందించి మానవా తా విలువలను పెంపొందించటం గర్వించదగ్గ విషయమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండల ప్రజలు సేకరించిన 600 క్వింటాలు బియ్యంను కరలించే ఐచర్ వాహనాలకు శుక్రవారం ఎమ్మె ల్యే గుమ్మనూరు జయరాం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడను వరద ముంచేత్తడం బాధకరమని వరద బాధితులను ఆదుకోవటానికి నేను సైతం అంటూ ఎమ్మెల్యే జయరాం రూ,5 లక్షలు ప్రకటించారు. సంపాదించిన దానిలో కొంత దేవునిసేవ, నిరుపేదలను ఆదుకోవడానికి వినియోగించడంతో పుణ్యఫలం సిద్ధిస్తుందని తద్వారా పరమాత్మని కృప ఉంటుందన్నారు. మండల ప్రజలు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేసి తమ సేవా నిరతిని చాటుకున్నారని తెలియ జేస్తూ వారంతా అందించిన బియ్యం, నగదును సేకరించి విజయవాడకు తరలిస్తున్న ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులను అభినందించారు. రాజకీయాల్లో అపార అనుభవం కల్గిన ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు రాజకీయ ఉద్దం దుడిగా పేరు పొం దా రని ఆయన పాలనలో రా ష్ట్రం అన్ని విధాలుగా అభి వృద్ధి చెందుతుందని ప్ర జలం దరూ సుభిక్షంగా ఉం టార న్నారు. ఈ కార్య క్రమ ంలో టిడిపి పామిడి ఇన్ ఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి నాయకులు ఆర ్, ఆర్, రమే ష్, ప్రభాకర చౌద రి ,బొల్లు శ్రీనివాసరెడ్డి, జిం కల సంజీవ కుమార్, బొ మ్మా మోహన్, పాళ్యం నారా యణస్వామి, గౌస్‌పీరా, దేవులే శ్యాం రావు, గుత్తి కొనకొండ్ల సూరి, దాసరి లక్ష్మి కాంతమ్మ, నల్లబోతుల శ్రీనివా సులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నైపుణ్యశిక్షణ, ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
జిల్లాలో నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు పెద్దఎత్తున జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా నైపుణ్య కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ సామర్థ్యం పెంపొందేలా చూడాలని, శిక్షకులు, ట్రైనీల శిక్షణను పెద్దఎత్తున జరిగేలా చూడాలన్నారు. సంకల్ప, పిఎం విశ్వకర్మ, తదితర కార్యక్రమాలపై చర్చించి జిల్లా నైపుణ్య అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి కౌశల్య వికాస యోజన పథకం సంకల్ప ద్వారా ఎక్కువ మందికి శిక్షణ ఇచ్చేవిధంగా సెంటర్లను పెంచే విధంగా చూడాలన్నారు. ఇక్షణ ఇచ్చిన తరువాత కంపెనీల్లో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధ ంగా జాబ్‌మేళా నిర్వహించాలన్నారు. ప్రతి నెలా జాబ్‌మేళా నిర్వహించేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. వచ్చే వారంలో జాబ్‌మేళా నిర్వహించాలని తాను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు పెద్దఎత్తున జరగాలని ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కావునా పరిశ్రమశాఖ, జనశిక్ష సంస్థాన్, స్కిల్ ఫోక్స్ (ఇన్‌హౌస్ ట్రైనింగ్) శిక్షణలు పెట్టాలని దీనికి సంబంధించి అనంతపురంలో 20 వున్నాయని జిల్లా స్థాయిలో వర్క్‌షాపులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి రాజ్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఓబులమ్మ, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి నాగరాజరావు, ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిటిడబ్ల్యుఓ రామాంజినేయులు, ఎస్‌సి కార్పోరేషన్ ఇడి సారయ్య, పాలిటెక్నిక్, ఐటిఐ ప్రిన్సిపాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

# దులీప్ ట్రోఫీలో కుప్పకూలిన ఇండియా డీ

- ఇండియా ఏ బౌలర్ల ధాటికి 183 పరుగులకు ఆలౌట్ - ఇండియా సీ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ 525 ఆలౌట్ - ధీటుగా ఆడుతున్న ఇండియా బీ 124/0

**అనంతపురం క్లాక్‌టవర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
ఇండియా ఏ బౌలర్ల ధాటిరి ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 183 పరుగులకు కుప్పకూలింది. ఇండియా ఏ జట్టుకు 107 తొలి ఇన్నింగ్స్ అధిక్యత లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా ఏ జట్టు బ్యాట్స్‌మెన్‌లు ప్రతమ్ సింగ్, మయాంక్ అగర్వాల్ అర్థ సెంచరీలు చేశారు. మరో మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు భారీ స్కోర్ చేసింది. ఇండియా బీ జట్టు తొలి ఇని ్నంగ్ ్సలో ధీటుగా జవాబిచ్చింది. శుక్రవారం ఆర్టీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఉన్న రెండు మైదానాల్లో దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండియా ఏ,డీ మరియు ఇండియా బీ,సీ జట్లు తలపడ్డాయి.

**రాణించిన అఖీబ్,ఖలీల్:**
ఇండియా ఏ జట్టు బౌలర్లు ఖలీల్ అహ్మద్, అఖీబ్ ఖాన్ చెరో మూడు వికెట్లే తీసుకోని ఇండియా డీ జట్టును స్వల్ప స్కోర్‌కు పరిమితం చేశారు. మిగతా బౌలర్లు ప్రసిద్ధ్ కృష్ణ, తనుష్, సామ్స్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 52.1 ఓవర్లలో 183 పరుగులు చేసింది. జట్టులో దేదవత్ పడిక్కిల్ 92, హర్షిత్ రాణా 31, రికీ బుయి 23 పరుగులు చేయగా మిగతా వారు పెద్దగా రాణించలేదు. దీంతో ఇండియా ఏ జట్టుకు 107 పరుగులు అధిక్యత లభించింది.

**మయాంక్,ప్రతమ్ సింగ్ అర్ధసెంచరీలు:**
అనంతరం ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట మేగిసే సమయానికి వికెట్ నష్టాపోకుండా 115 పరుగులు చుసింది, జట్టులో ఓపెనర్లు ప్రతమ్ సింగ్ 82 బంతుల్లో 6 బౌండరీలతో 59, మయాంక్ అగర్వాల్ 87 బంతుల్లో 8 ఫోర్లతో 56 పరుగులు చేశారు.

**ఇండియా సీ భారీ స్కోర్:**
ఇండియా బీతో జరుగుతున్న మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 525 పరుగుల భారీ స్కోర్ చేసింది. జట్టులో ఆల్‌రౌండర్ మవన్ సుతార్ 156 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 82 పరుగులు చేయడం విశేషం, అన్షుల్ కాంబోజ్ 38, మయాంక్ మార్కొండే 17 పరుగులు చేశారు. ఇండియా బీ జట్టు బౌలర్లు ముకేష్ కుమార్ 4, రాహుల్ చాహర్ 4, నవతీప్ శైనీ, నాతీష్ కుమార్‌రెడ్డి, చెరో వికెట్ ఈసుకున్నారు. ఇండియా బీ జట్టు తోలి ఇన్నింగ్స్‌లో ధీటుగా జవాభిచ్చింది. జట్టులో కెప్టెన్ అభిమన్యూ మిథున్ 91 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌లో 51, నారాయణ్ జగదీశన్ 126 బంతుల్లో 8 ఫోర్లతో 67 పరుగులు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టాపోకుండా 124 పరుగులు చేసింది ఇండియా బీ జట్టు.

# కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న హోం మినిష్టర్ స్పెషల్ ఆఫీసర్



**కంబదూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
కంబదూరులోని అతి పురాతన మల్లేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రకవారం హోమ్ మినిష్టర్ వంగలపూడి అనిత వద్ద నియమింపబడిన స్పెషల్ ఆఫీసర్ అనిల్ పులపాటి సతీ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం కలికారు. అనంతరం ఆయన మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆంజినేయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గతంలో ఈయన అనంతపురం జిల్లాలో డిఎస్పీగా పని చేశారు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న స్పెషల్ ఆఫీసర్ అనిల్ పులపాటి

# పిఎంకెవివై ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
పిఎంకెవివై ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టరన వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సాయినగర్‌లోని ఎన్ఎసి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పిఎంకెవివై పథకం కింద శిక్షణ పొందుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. మీకు ఉద్యోగం ఎక్కడ కావాలి, ఎంత జీతం కావాలి, స్థానికంగా ఉద్యోగం దొరకని పరిస్థితుల్లో బయట నగరాల్లో పనిచేయగలరా అంటూ అడిగారు. ఉద్యోగాలు కల్పిస్తే ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా వున్నామని వారు తెలిపారు. ఎలక్ట్రీషన్, ల్యాండ్ సర్వేలో మంచి నైపుణ్యం తెచ్చుకోవాలన్నారు. ట్రెనింగ్ పూర్తయిన వెంటనే వారికి ప్లేస్‌మెంట్ కల్పించాలని స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులను, ఎన్ఎసి ఏడిలను కలెక్టర్ ఆదేశించారు. పక్కనే వున్న ఆర్అండ్‌బికి సంబంధించిన భవనాన్ని ఎన్ఎసికి ఇవ్వడానికి ఈ ఆఫీస్ ఫైల్‌ను తయారు చేసి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎసి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి రాజ్‌కుమార్, అనంతపురం రూరల్ తహశీల్దార్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

02ATP27_02ATP27.qxd 13-09-2024 PM 10:56 Page 1



## పరిశుభ్రతను పాటిద్దాం... వ్యాధులు రాకుండా అరికడదాం...

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి శ్రావణ్‌కుమార్

గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులు సోకకుండా అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని డి.హీరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండలంలోని మడేనహళ్లి గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు చేసి వ్యాధుల బారిన పడిన రోగులను పరీక్షించి తగిన చికిత్సలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పలువురు జ్వరాల బారిన పడ్డారని, జ్వరాలతో బాధపడుతున్న వారిని పలు రకాల పరీక్షలు జరిపి తగిన మందులు, మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని వైద్యాధికారి చెప్పారు. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలకు శుభ్రతను పాటించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఇళ్లలో పరిశుభ్రతను పాటించాలని, మరిగించి చల్లారిన వేడి నీళ్లను సేవించాలని, వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని గ్రామస్థులకు అవగాహన పరించారు. అనంతరం గ్రామంలో దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించి ఇళ్ల మధ్యలో ఉన్న మురికి గుంతల్లో యాంటి లార్వా మెజర్స్, వృధా అయిల్, బాల్స్ వేయించి పలు జాగ్రత్తలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎంపిహెచ్ఈఓ జె.రాజశేఖర్, ఆరోగ్య కార్యకర్త పార్వతి, ఎంఎల్‌హెచ్‌పి పి.భువనేశ్వరి పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవి విగ్రహ నిర్మాణానికి పూజా కార్యక్రమం

రాయదుర్గం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



విగ్రహాన్నికి పూజలు చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ఆంజినేయస్వామి లేఅవుట్ లో ఏర్పాటు చేయనున్న అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో అన్నపూర్ణ అమ్మవారి విగ్రహం నిర్మాణానికి శిలా పూజా కార్యక్రమాన్ని దాతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ నిర్వాహకులు గాజుల వెంకటేశులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ విగ్రహ శిల్పి అయోధ్య రామ చందిరం చెక్కిన అరుణ్ యోగిరాజుకి అమ్మవారి విగ్రహాన్ని రూపొందించడానికి పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అమ్మవారి విగ్రహ నిర్మాణానికి బండి వెంకటేశులు హోండా షోరూం అల్లుడు అండ్ ధేర్లష్ రూ.1,20,000, ఉప్పు శెట్టి వీరస్వామి రూ.1,00,000, ఉప్పుశెట్టి రామచంద్రప్ప రూ.1,00,000, నలుబోలు శ్రీలక్ష్మి మధు రాయల్ అనంతపురం డివిజన్ కార్పొరేటర్ రూ.1,00,000, నల్లపూల గాజుల లలిత వెంకటేశులు రూ.1,00,000, చిందనూరు భీమల్ కుమార్ రూ.50వేలు విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి విరాళాలు అందించారు.

## దోమలు లేని సమాజం నిర్మిద్దాం

-కెంచే లక్ష్మినారాయణ



అవగాహన కల్పిస్తున్న దృశ్యం...

రాయదుర్గం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

దోమలు లేని సమాజం నిర్మిద్దామని, ప్రజారోగ్యానికి విగాతంగ మారిన దోమలు, ఈగలు లేని ఇళ్లను కాలనీలను పట్టణాన్ని నిర్మించుకోవడం మన చేతుల్లోనే ఉందని ఆరోగ్య విద్య నిపుణులు కెంచే లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని సిద్దేశ్వర కాలనీలో మురికి వాడల్లో ఇల్లు తిరిగి గుర్తించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రజలతో సమావేశమై స్వచ్ఛ రాయదుర్గం స్వచ్ఛ రాయదుర్గం నిర్మించేందుకు అవసరమైన ఆరోగ్య అవగాహన ప్రజలకు కల్పించారు. టైఫాయిడ్, మలేరియా, డెంగూ, అతిసారం, కామెర్లు లాంటి అంటూ వ్యాధులకు దోమలు, ఈగలు ప్రధాన కారణమని, పరిశుభ్రంగా పరిసరాలను ఉంచుకోవడం ద్వారా ఈగల వ్యాప్తిని అరికట్టవచ్చని ఆయన తెలిపారు. దోమలు పుట్టకుండా చేయాలంటే ఇంటి వద్ద ట్యాంకుల్లో రొట్టెల్లో నీటిపై మూతలు వేసుకోవాలని, వారినికి ఒకసారి డ్రైడే పాటించాలని కోరారు. దోమలు పుట్టకూడదనుకుంటే దోమతెరలు వాడాలని, రోజు సాయంత్రం వేపాకు పొగ వేసుకోవాలని కోరారు. మరగ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరిరక్షకులు శాంతికుమారి, లక్ష్మి, సచివాలయసిబ్బంది, సచివాలయ ఆరోగ్య సిబ్బంది తులసి, నాగమణి, పవిత్ర, విజయలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు.

## డ్రై డే ఫ్రైడేను పాటించండి -డాక్టర్ రాజేష్‌కుమార్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త,



మురికి కాలువను పరిశీలిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో డ్రైడే ఫ్రైడేను పాటించాలని డాక్టర్ రాజేష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ కాలేజిముందు వున్న మురికి కాలువను సూపర్‌వైజర్ రామలక్ష్మీతో కలిసి పరిశీలించిన అనంతరం మురుగునీరు నిలిచినచోట వేస్టుఆయిల్‌వేసి దోమలవ్యాప్తిని అరికట్టాలని అన్నారు.గ్రామాలలో ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడేను పాటించేలా చూడాలని అన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించండి కన్వీనర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త,

మండల అభివృద్ధికి సహకరించాలని తెలుగుదేశం మండల కన్వీనర్ శ్రీరాములు జిల్లాపరిషత్ సీఈఓను కోరారు.ఎంయల్ఎఅమిలినేని సురేంద్రబాబుఆదేశాలమేరకుకన్వీనర్ శ్రీరాములు,కొండాపురం సర్పంచ్ వనిత మల్లి కార్జున శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్‌పిసీఈఓ ఓబుళమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన కన్వీనర్ బ్రహ్మసముద్రం మండలం చాలా వెనుకబడిన మండలం మండల అభివృద్ధి జరగాలంటే మండలానికి నిధులు మంజూరుచేసి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.



జడ్‌పిసీఈఓను కలిసిన కన్వీనర్ శ్రీరాములు

## గర్భవతులకు పౌష్టికాహారం

- లేపాక్షి ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని శుక్రవారం వైద్యపరీక్షలకు హాజరైన 75 మంది గర్భవతులకు లేపాక్షి ఆలయ కమిటీచైర్మర్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందచేశారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం డాక్టర్లు వెంకటచిరంజీవి, వైద్యసిబ్బంది, గర్భవతులు,ఆలయచైర్మన్ రామానందన్ మిత్రులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనానికి నిప్పుపెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

లేపాక్షి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



పూర్తిగా దగ్ధమైన ద్విచక్రవాహనం

మండలంలోని బిసలమానేపల్లి గ్రామంలో గురువారం రాత్రి ఇంటి ముందు నిలిపిన ద్విచక్రవాహనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఈ సంఘటనలో బుల్లెట్ వాహనం పూర్తిగా దగ్ధమైంది. ఎస్ఐ గోపి తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గ్రామంలోని వెంకటాపురం రహదారిలో రోజులాగానే గురువారం రాత్రి ఇంటి ముందు మధుసూదన్ అనే వ్యక్తి ద్విచక్రవాహనాన్ని నిలిపి నిద్రించాడు. అయితే అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు చెలరేగడంతో గమనించిన కొందరు గట్టిగా అరవగా చుట్టుపక్కల వారు ద్విచక్రవాహానికి అంటుకున్న మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే ఆ మంటల్లో ద్విచక్రవాహనం పూర్తిగా కాలిపోయింది. బాధితుడు మధుసూదన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సీతఫల సాయం వేలం

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మెచ్చిరి పంచాయితీ పరిధిలో ఉన్న అనుపకొండలోని సీతాఫలంచెట్లలోని సీతాఫల సాయంను ఈ నెల 17వ తేదీన మంగళవారం రోజు ఉదయం11గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు సచివాలయ,పంచాయితీ కార్యదర్శి హేమంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ వేలం పాటలో పాల్గొనవల్సిన వారు రూ.500 దరావస్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చని తెలిపారు.

## పల్లెల్లో నేటి నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

- మౌళిక సదుపాయాలపై అవగాహన కార్యక్రమాలు

- ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా

గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా

కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా గ్రామాల్లో మౌళిక సదుపాయాల కోసం అమలు చేసే స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలపై పంచాయతీ కేంద్రాల్లో ఈ నెల 14 నుండి అక్టోబర్ 2 వరకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎంపిడిఓ రఘునాథ్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి పంచాయతీ కేంద్రాల్లో స్థానిక పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది వైద్యశాఖల నేతృత్వంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రధానంగా గ్రామాల్లో డ్రైనేజి క్లీనింగ్, వీధుల పరిశుభ్రత, నీటి ట్యాంకుల శుభ్రత, పైపులైన్ లీకేజీలు నివారించడం, తాగునీటి కల్పన వంటి అనేక మౌళిక సదుపాయాలపై దృష్టి సారించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## టిడిపి గుత్తి పట్టణ అధ్యక్షునిగా చౌదరి నియామకం

గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



నూతన అధ్యక్షున్ని ఎమ్మెల్యే జయరాం అభినందిస్తున్న దృశ్యం

గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా ఎంకె చౌదరిని నియమించినట్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ఇన్‌చార్జ్ నారాయణ ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ వరదబాధితుల నిమిత్తం నిత్యావసరసరుకులు అందచేసిన ప్రజలను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన చౌదరి సేవలకు గుర్తింపుగా పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన అధ్యక్షున్ని పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు సత్కరించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## హెచ్ఎల్‌సి వంతెన కూలింది

కణేకల్లు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



కూలీన వంతెన

మాల్యం నుండి నాగేపల్లి వద్ద హెచ్ఎల్‌సి కాలువపై ఉన్న ప్రధాన దారి వంతెన శుక్రవారం కూలిపోయింది. ఈ వంతెన పైనే ఐదు నిమిషాలు ముందు ఒక బోర్వెల్ వెళ్లడంతో ఇది కూలినట్లు స్థానికులు తెలిపారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. హెచ్ఎల్‌సి వంతెనపై ప్రయాణాలు ప్రమాదకరమని, ఈ వంతెనలు శిథిలావస్తులో ఉన్నాయని అధికారులు ఒక్క ఆర్టీసి బస్సులకు మాత్రమే నిషేధించారు. మిగిలిన పెద్దపెద్ద ట్రక్కులు, లారీలు, స్కూల్ బస్సులు యధావిధిగా ఈ వంతెనపైనే ప్రయాణం చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోయారు. మాల్యం-నాగేపల్లి, గరుడచేడు, మీండ్లపల్లి, తుమ్మిగనూరు, హోన్నూరుకు పోయే గ్రామాల ప్రజలు గమనించాలని తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు. ఈ దారిని హెచ్ఎల్‌సి కాలువపై వంతెన నిర్మించేంతవరకు ఈ రాకపోకలు నిలిపేస్తామన్నారు. పై గ్రామాలకు వెళ్లాలంటే మాల్యం నుండి హెచ్ఎల్‌సి కాలువ ఎడమవైపు నుండి కాలువ పక్కలోనే దారిని మళ్లించినటున్న తహసీల్దార్ ఫణికుమార్ తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎంఆర్‌పిఎస్ కమిటి ఎంపిక

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



ఎన్నికైన కమిటి సభ్యులు...

ఉసరుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. కంబదూరు మండలం నుంచి తాలుకా ఉపాధ్యక్షులుగా తిప్పేపల్లి రాజు, తాలుకా ప్రధాన ప్రతినిధిగా అండేపల్లి హరికుమార్‌ను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆశయాలను కొనసాగించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కమిటిలో అవకాశం కల్పించినందుకు ఎంఆర్‌పిఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసరపాటి బ్రహ్మయ్య మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు గంపల రామాంజినేయులు, ఇతర మండలఅధ్యక్షులు, కమిటిసభ్యులు పాల్గొన్నారు.

## ఆర్డీఓకు విరాళం అందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



ఆర్డీఓకు చెక్కును అందిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు.

కళ్యాణదుర్గం పట్టణ సమీపంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కళ్యాణదుర్గం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల్లు ఆంధ్రప్రదేశ్ లోని వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి డిడి రూపంలో రూ.65,123 చెక్కును కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారి డాక్టర్ రాణిసుష్మితకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా చెక్కును అందించడంతో ఆర్డీఓ ఎన్ఎస్ఎస్ అధికారులను మరియు విద్యార్థులను అబినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ కె.శ్రీధర్, కె.రవిశంకర్, వాలంటీర్లు సాయి, శ్రీలత, మల్లి,గోవర్ధన్, కార్తీక్, సోనియా తదదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ రోడ్డు యువత వినాయక నిమజ్జనం

కణేకల్లు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:



నిమజ్జనానికి బయలుదేరిన వినాయకుడు

మండల కేంద్రం లోని ఉరవకొండ రోడ్డు యూత్ ఆధ్వ ర్యంలలో ప్రతిష్టించిన శ్రీ వినాయక ఉత్స వాలలో భాగంగా శుక్రవారం ఈ విఘ్నేశ్వరస్వామిని ట్రాక్టర్‌పై అలంకరించి డిజే సౌండ్ సిస్టంతో ఉరవకొండ రోడ్డు అంతా మారుమోగించి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే వివిధపూజలు నిర్వహించి ప్రసాదాన్ని వినియోగిం చారు. ఉరవకొండ రోడ్డు నుంచి హిస్పెటల్ మీదుగా కింది గేరి నుండి మైన్ బజార్‌మీదుగా రామనగర్‌మీదుగా హెచ్ఎల్‌సి ఎగువకాలువలోకి శ్రీవినాయక స్వామిని నిమజ్జనం గావించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి పూజలు

అగళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

మండలంలోని రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి శ్రీమహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అగళి మారెమ్మదేవతకు పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవార్లకు వివిధ రకాల పూలమాలలతో అలంకరించారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై హారతులు పట్టారు. అభిషేకాలు, మహామంగళహారతి అనంతరం మండలి వారు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## కార్పోరేట్ స్థాయి బ్యూటీపార్లర్‌ను రద్దుచేయాలని కమీషనర్‌కు వినతి

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు.

పుట్టపర్తి మున్సి పాలిటీ పరిధిలోని కర్ణాటకనాగేపల్లి వద్ద కార్పోరేట్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న బ్యూటీపార్లర్ ను వెంటనే నిలిపివే యాలని పుట్టపర్తి నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.శుక్రవారం పుట్టపర్తి మున్సిపల్ కార్యలయం నందు కమీషనర్ ప్రహ్లాదకు,చైర్మెన్ ఓబుళపతి లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తాత,తండ్రుల వారసత్వం నుండి సంక్రమించిన కుల వృత్తిని ఆధారంగా చేసుకొని,పుట్టపర్తి పట్టణంలో చిన్నచిన్న సేవింగ్,సెలూన్ షాపులను ఏర్పాటు చేసుకొని,దాదాపు 150 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు.అలాంటిది పుట్టపర్తి పట్టణంలో నాయీబ్రాహ్మణుల జీవనోపాధిపై దెబ్బకొట్టే విధంగా కార్పోరేట్ స్థాయిలో బ్యూటీ పార్లర్ పెట్టడం సమంజసం కాదన్నారు.అదేవిధంగా ఈ పార్లర్ నందు మహిళలకు మాత్రమే అవకాశం కల్పిస్తే మాకు అభ్యంతరం లేదన్నారు.కానీ ఎట్టిపరిస్థితుల్లోనూ మగవారికి ఈ పార్లర్ నందు అవకాశం ఇవ్వకుండా నిర్వహించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు మీసాల శ్రీనివాసులు,గోపి, నాగరాజు,రమణ,శ్రీనివాసులు,ప్రవీణ్,మల్లి తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనోత్సవంలో సేవాభావం

-భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు



రామానందన్ సౌజన్యంతో అన్నదానం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



విశ్వహిందూపరిషత్ నేతృత్వంలో

హిందూపురంలో గణేష్ నిమజ్జనం వేడుకల సందర్భంగా శుక్రవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. స్వచ్ఛంధంగా కొందరు రాజకీయ పార్టీలు, సేవా సంస్థలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వహిందూపరిషత్ జిల్లా గౌరవాధ్యక్షులు చారుకీర్తి, తదితరుల నేతృత్వంలో గాంధీ సర్కిల్ వద్ద అన్న సంతర్పణ చేశారు. అదేవిధంగా లేపాక్షి ఆలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ రామానందన్ తన మాతృమూర్తి దివంగత రమామణి జ్ఞాపకార్థం పట్టణంలోని సద్భావన సర్కిల్ వద్ద పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సిఅండ్ఐజి మిషన్ చర్చ్ ఆవరణలో క్రైస్తవులు నిమజ్జనం విధులకు వచ్చిన పోలీసులకు ఫలహారం అందచేశారు. కార్యక్రమంలో లైఫ్‌వరల్డ్ ఉదయ్‌కుమార్, మింటు, నాగేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు నవీన్ సౌజన్యంతో అంబేద్కర్ సర్కిల్ వద్ద ప్రజలకు అన్నసంతర్పణ చేశారు. గోకుల్ మునీంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజనప్ప, రమేష్, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. బిఎస్‌టి పెట్రోల్‌బంక్ నిర్వాహకులు భక్తులకు ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అన్నసంతర్పణ చేశారు. సద్గురు శ్రీయోగినారాయణ సేవా సమితి నేతృత్వంలో నానెప్పనగర్ వద్ద అన్నదానం చేశారు. ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద ఆర్ఎంఎస్ షఫీ నేతృత్వంలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టారు.

## గణేష్ లడ్డూల వేలంలో పోటాపోటీ

హిందూపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



లడ్డు వేలంలో రాము, తదితరులు

ఏడు రోజుల పాటు గణేష్ ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధల మధ్య పూజలు చేసిన అనంతరం లడ్డూల వేలంను శుక్రవారం నిర్వహించగా పోటాపోటీ జరిగింది. స్థానిక గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీఅభయ గణపతి సేవా సమితి, మార్కెట్ మహారాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లడ్డును పాండు రవి ఎంటర్‌ప్రైజస్ రోహిత్ 1.40 లక్షలకు దక్కించుకున్నారు. నిర్వాహకులు నిమ్మకాయల రాము, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చౌడేశ్వరికాలనీలో జరిగిన లడ్డూ వేలంలో బీరే వేణుగోపాల్ 40 వేల రూపాయలకు లడ్డును పొందారు.

## చిన్నముష్టూరులో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ధ్వంసం..!

- శిలాఫలకం మొదలు, తలపులు, గాజు కిటికీల అద్దాలు పగులగొట్టిన దుండగులు- దుండగులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసిన కాంట్రాక్టర్

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



సెంటర్‌లోని డాక్టర్ క్వార్టర్స్ తలుపును ధ్వసం చేసిన దృశ్యం



కిటికీల గాజు అద్దాలను ధ్వంసం చేసిన దృశ్యం



మెట్లవద్ద స్టీల్ రెయిలింగ్ రాడ్లను ఎత్తుకెళ్లిన దృశ్యం

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ (ఆరోగ్య కేంద్రం, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రము)ను దుండగులు ధ్వంసం చేశారు. 17.5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఈ భవనాన్ని పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ సంబంధిత శాఖకు అప్పగించాల్సి ఉంది. ఈక్రమంలోనే కొందరు దుండగులు ఆయుష్మాన్‌భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌పై దాడిచేసి తొలుత ప్రధాన ద్వారంవద్దగల నవరత్న సంక్షేమ పథకాలను వివరించే శిలాఫలకాన్ని ధ్వంసంచేసి చెక్క తలపులకు వేసిన తాళాలు బద్దలు కొట్టారు. కిటికీల గాజు అద్దాలను, మెట్ల మార్గంకు ఇరువైపులా స్టీల్ రాడ్లతో వేసిన రెయిలింగ్‌ను, వెనుక వైపునగల డాక్టర్ క్వార్టర్ (నివాసగృహం) ప్రధాన తలపులను ధ్వంసం చేశారు. లోపలికి వెళ్లిన దుండగులు హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌తోపాటు డాక్టర్ క్వార్టర్స్‌లోని 8 సీలింగ్ ఫ్యాన్లను, స్టీలు రాడ్లను ఎత్తుకెళ్లిపోయారు. దీంతో సంబంధిత భవన కాంట్రాక్టర్ మహానందరెడ్డి ఈ విషయమై ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం పిర్యాదుచేశారు. దుండగులదాడి, అపహరణలో 50వేలకుపైగా నష్టం వాటిల్లిందని విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌తోపాటు రైతు సేవా కేంద్రాలు ఇంకనూ ప్రారంభానికి నోచుకోలేదు.

## జీఓ నెంబర్ ॥5ను రద్దు చేయాలి...

రాయదుర్గం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:




నిరసన తెలుపుతున్న ఆరోగ్య సిబ్బంది

గత కొన్ని సంవత్సరాలుగా మా సమస్యలు కోసం పోరాడుతున్నమని, ప్రభుత్వాలు మా సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుతామని ఆరోగ్య సిబ్బంది పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్లకార్డులతో నర్సులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ నెంబర్ 115ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ నర్సులను, తక్షణమే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మా సమస్యలను త్వరిత గతిన పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

బత్తలపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


మండలస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మండలంలోని రామాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. శుక్రవారం మండల కోఆర్డినేటర్ లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన ఈ పోటీలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, చెస్, అథ్లెటిక్స్ మొదలైన క్రీడలలో పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు గంగిరెడ్డి మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, మహమ్మద్‌జాన్, పిఈటి లక్ష్మినారాయణ, రవీంద్ర, నాగమల్లేసు, సువర్ణ, లాల్‌బాషా, భాగ్యలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.


వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

## ద్విచక్రవాహనంతో ట్రాక్టర్‌ను ఢీకొన్న వ్యక్తి

### - ద్విచక్రవాహనదారుడు మృతి

బత్తలపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


సంఘటనాస్థలంలో మృతిచెందిన పవన్, గాయపడిన ఈశ్వర్


ఈశ్వర్ ఫైల్‌ఫోటో

మండలంలోని నల్లబోయనపల్లి బస్టాప్ వద్ద ద్విచక్రవాహనంలో వెళుతున్న వ్యక్తి ట్రాక్టర్‌ను వెనుకనుండి ఢీకొన్నఘటనలో ద్విచక్రవాహనదారుడు మృతిచెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు అనంతపురం పట్టణం ఐదవ రోడ్డు ఎంపి కాలనీకి చెందిన ఆంజనేయులు కుమారుడు పవన్(27), ఈశ్వర్‌లు ద్విచక్రవాహనంలో కదిరిలో చీరల వ్యాపారం చేసేందుకు చీరలు తీసుకుని వెళుతున్నారు. ద్విచక్రవాహనం మండలంలోని నల్లబోయనపల్లి బస్టాప్ వద్దకు చేరగానే గ్రామంలో నుండి వ్యవసాయ పొలంకు వెళ్లేందుకు ట్రాక్టర్ జాతీయరహదారిపైకి వచ్చింది. ట్రాక్టర్‌ను గమనించని పవన్ వెనుకవైపున ద్విచక్రవాహనంతో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో పవన్ అక్కడికక్కడే మృతిచెందగా ఈశ్వర్ స్వల్పగాయాల తో బయటపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే బత్తలపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్యతో పాటు కుమార్తె వున్నట్లు తెలిపారు. పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.న

## గంగమ్మ ఒడిచేరిన అనంత పద్మనాభ వినాయకుడు

### - పట్టణంలో కొనసాగిన నిమజ్జన భారీ ఊరేగింపు

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


అనంత పద్మనాభ వినాయకుడి విగ్రహంవద్ద ఉత్సవ కమిటీ సభ్యులు

పట్టణంలోని అంబేద్కర్ నగర్ అయ్యప్పస్వామి ఆలయంవద్ద ఏర్పాటు చేసిన అనంత పద్మనాభ వినాయకుడు గంగమ్మ ఒడి చేరాడు.


భారీ ఊరేగింపు నడుమ అనంత పద్మనాభ వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

7వ రోజు శుక్రవారం ఉత్స వ సమితి భారీ ఊరేగింపు నడు మ వినాయకుడి విగ్రహాన్ని ఊరే గింపు నిర్వహిం చింది. ట్రాక్టర్‌లో అనంత పద్మ నాభ వినాయ కుడిని కొలువుదీర్చి అంబేద్కర్ నగర్ మొదలు బళ్లారి బైపాస్ వరకు డప్పు వాయిద్యాల నడుమ పెద్దఎత్తున బాణా సంచా పేల్చుతూ నృత్యాలు చేశారు. అనంతరం చిన్నముష్టూరు గ్రామ సమీపంలోని హంద్రీనీవా ప్రధాన కాలువలో విగ్రహాన్ని నిమజ్జనం గావించారు. నిమజ్జనోత్స వం సందర్భంగా అయ్యప్పస్వామి గుడి ప్రాంతంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సీతారాం ఏచూరి లేనిలోటు పూడ్చలేనిది

### - వజ్రకరూరులో సంతాపం తెలిపిన సీపీఎం నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త


సీతారాం ఏచూరి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి లేనిలోటు పార్టీకు, దేశానికి పూడ్చలేనిదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రంగారెడ్డి, మండల కార్యదర్శి విరుపాక్షి అన్నారు. వజ్రకరూరు మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి పీడిత తాడిత ప్రజల అభ్యున్నతికి ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించి కృషి చేశారన్నారు. ఎంతో మేధోసంపత్తి కల్గిన ఆయన ఎస్ఎఫ్ఐ విద్యార్థి దశనుండే ఎన్నో పోరాటాలు నిర్వహించారన్నారు. 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించిన సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరారని, 1975లో సీపీఎం ప్రాథమిక సభ్యత్వం తీసుకొని 1985లో కేంద్ర కమిటీలో 1988లో కేంద్ర కార్యవర్గంలో సభ్యునిగా ఎన్నికయ్యారన్నారు. 1999లో పోలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యాని తెలిపారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా మూడు పర్యాయాలు పనిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు షేక్షావలి, చిన్న ఆంజనేయులు, నరసింహులు, రాకెట్ నాగన్న, జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వజ్రకరూరు పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణ అధికారి గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గురువిద్యా గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

మడకశిర సెప్టెంబర్ 12 ప్రభాతవార్త;


గణపతి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

డ్రైవర్స్ మరియు ఓనర్స్ వారు ఏర్పాటు చేసిన గురువిద్యా గణపతి దేవాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు ప్రత్యేక పూజలను చేయించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, నరసింహరాజు, ఉమాశంకర్, తిమ్మరాజు, బొమ్మయ్య గారి చంద్ర, డీలర్ సోము తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డిను సన్మానించిన పార్టీ శ్రేణులు

### - ప్రమాణ స్వీకారం అనంతరం సీడబ్ల్యూసీ సభ్యుడు ఎన్.రఘువీరారెడ్డితో భేటి

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డిను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల దృశ్యాలు



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాకెట్ల వై.మధునూదన్‌రెడ్డిను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రం అనంతపురంలోకి డీసీసీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారంచేసి డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన్ను జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వై.మధుసూదన్‌రెడ్డి నీలకంఠాపురం గ్రామానికి వెళ్లి సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వై.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అందరినీ కలుపుకొని పార్టీకు పూర్వ వైభవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గుడిబండలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన

గుడిబండ సెప్టంబర్ 13 ప్రభాతవార్త;


డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్జేడి నాగలింగారెడ్డి

ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మడకశిర నియోజకవర్గం గుండుమలలో పర్యటించినప్పుడు ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు గుడిబండ మండలానికి ఒక డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడంతో శుక్రవారం ఆర్జేడి నాగలింగారెడ్డి స్థల పరిశీలన కొరకు వచ్చి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. గుడిబండ డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం వినతి పత్రాన్ని ఇచ్చిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు గుడిబండ మండల ప్రజల తరపున మాజీ జడ్పిటీసి తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నూతన కమిటీ ఎన్నిక

మడకశిర సెప్టంబర్ 13 ప్రభాతవార్త;


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆసుపత్రి కమిటీ సభ్యులు

మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి యందు శుక్రవారం నూతనంగా కమిటీని ఎన్నుకొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, కమిటీ సభ్యులుగా డాక్టర్ కృష్ణ మూర్తి, అశ్వర్థ రామప్ప, మారుతిరెడ్డి, మంజునాథ్, మంపశాలక్ష్మిని ఎన్నుకొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ ఎమ్మెల్యే ఎ ఎస్.రాజును, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలను ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన

గుంతకల్లు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

మండలంలోని వైటిచెరువు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రక్తహీనతపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆకుకూరలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, అంగన్‌వాడి టీచర్ లలితమ్మ, రాజేశ్వరి, అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు. అలాగే పోషనోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడి కేంద్రంలో తల్లులు, గర్భవతులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు.

## డీడీగా పదోన్నతి పొందిన పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ కాంతమ్మ

### - సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికిన డీడీ, సిబ్బంది

ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


పదోన్నతులు పొందిన డాక్టర్ కాంతమ్మ, డాక్టర్ ఉమామహేశ్వర, డాక్టర్ పెద్దన్నసలను సన్మానించిన డీడీ తదితరులు

పశుసంవర్ధకశాఖ ఉరవకొండ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కాంతమ్మ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది పెనుకొండ షీప్ ఫామ్‌కు, డాక్టర్ ఉమామహేశ్వర ఏడీగా పదోన్నతి పొంది ఉరవకొండ పశుసంవర్ధకశాఖ డీడీ కార్యాలయానికి, డాక్టర్ పెద్దన్నస ఏడీగా పదోన్నతి పొంది ఉరవకొండ పశు వైద్యశాలకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలోనే శుక్రవారం స్థానిక పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పదోన్నతి పొందిన డాక్టర్ కాంతమ్మ, డాక్టర్ ఉమామహేశ్వర, డాక్టర్ పెద్దన్నసలను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీడీ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఏ ఉద్యోగికైనా బదిలీ అనేది సర్వసాధారణమని అంకితభావంతో పనిచేసి మంచిపేరు సంపాధించుకోవడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు, పశుసంవర్ధకశాఖ సిబ్బంది, డీడీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీడబ్ల్యూ స్కీమ్ ప్రధాన పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి

### - నింబగల్లు ఎస్ఎస్ ట్యాంకుల నుండి పంపింగ్ పునరుద్ధరణ

ఉరవకొండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త


పైప్‌లైన్ మరమ్మతు పనులు పూర్తి చేసిన దృశ్యం

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన ప్రధాన పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి అయ్యాయి. వ్యవసాయ భూమి లోంచి ఉరవకొండకు వచ్చిన పైప్‌లైన్‌కు రంధ్రాలు పడి నీటి లీకేజీలు ఏర్పడిన క్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఈనెల 11వ తేదీన పైప్‌లైన్ మరమ్మతులు ప్రారంభించిన విషయం తెలిసిందే. శుక్రవారం మరమ్మతులు పూర్తికాగా సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల నుండి నీటి పంపింగ్‌ను పునరుద్ధరించారు. అయితే తమకు పెండింగ్ జీతాలు చెల్లించి పెండింగ్ సమస్యలు పరిష్కరించని పక్షంలో 14వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళతామని సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు ఇదివరకే అల్టిమేటం జారీ చేసిన క్రమంలో పట్టణంతోపాటు మరో 7 గ్రామాలకు నీటి సరఫరాను పునరుద్ధరిస్తారా లేదా అన్నది తేలాల్సి ఉంది.

## కళాశాల విద్యలో ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

### -శ్రీకృష్ణదేవరాయ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్న ప్రిన్సిపాల్


సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఏర్పాటు చేసి ఘనంగా స్వాగతం పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి భక్తవత్సలం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వక్తలు ప్రసంగిస్తూ విద్యార్థులు ఎవరైతే కళాశాల విద్యను ఇష్టపూర్వకంగా కష్టపడి చదువుతారో వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశలో అడుగులు వేయాలన్నారు. అప్పుడే మీరు కోరుకున్న ఉన్నత శిఖరాలను చేరుకోగలరని తెలియచేశారు. కళాశాలలో జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆజాద్, జునీద్‌బాష, నందగోపాల్, అరవింద్, కవిత, హరీష్‌బాబు, రఘునాథరెడ్డి, బాలమోహన్, లక్ష్మీదేవి, శ్వేత, అర్షియ, నౌరీన్, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

## పాలసముద్రం సిపిఎం కాలనీలో సీతారాంఏచూరికి నివాళులు

గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


సీతారాం ఏచూరికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పాలసముద్రం గ్రామంలోని సిపిఎం కాలనీలో శుక్రవారం సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాంఏచూరికి వ్యవసాయకార్మిక సంఘం, కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గం కార్యదర్శి కొండా వెంకటేశులు, స్వర్ణలత అధ్యక్షతన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీల పోరాటాలకు ఆకర్షితులై తుది శ్వాస వరకు సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం సేవ చేశారని కొనియాడారు. ఎమర్జెన్సీ కాలంలో జెఎన్‌టియు యూనివర్సిటీలో పెద్దఎత్తున పోరాడారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజా పోరాటాల నాయకునిగా కాకుండా రాజ్యసభ సభ్యునిగా ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కీర్తి గడించిన సైద్ధాంతికవేత్త దేశంలో ప్రతిపక్షాలను ఏకం చేసి వామపక్ష ఐక్య పోరాటాలకు స్పూర్తిదాత సీతారాంఏచూరి అని గుర్తు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో వామపక్షాల బావజాలం అభివృద్ధి కోసం ఎన్నో దేశాల్లో పర్యటించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఉన్నత వర్గాల్లో పుట్టి పీడిత ప్రజల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి సీతారాంఏచూరి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నరసింహపల్లి ఆంజనేయులు, కెవిపిఎస్ మండల నాయకులు భాస్కర్, రామాంజినేయులు, గంగాధర్, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు నంజుండప్ప, ప్రదీప్, లక్ష్మీదేవమ్మ, అచ్చమ్మ, రాజేశ్వరి, సుజాతమ్మ, రత్నమ్మ, నూరమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌సి కార్యాలయానికి చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫోటోలు అందచేసిన నిమ్మల శ్రీధర్

గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


ఫోటోలు అందచేస్తున్న నిమ్మల శ్రీధర్

పట్టణంలోని ఎంఆర్‌సి కార్యాలయానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను టిడిపి సీనియర్ నాయకులు గోల్డ్‌షాపు యజమాని నిమ్మల శ్రీధర్ తనవంతు బాధ్యతగా శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్రమణ్యం, మహేంద్ర, కమ్మవారిపల్లి ప్రసాద్, వెంకటేష్, పూలచంద్ర, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు సంఘటనల్లో ఇరువురు ఆసుపత్రిపాలు

గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం జరిగిన వేర్వేరు సంఘటనల్లో ఇరువురు ఆసుపత్రిపాలయ్యారు. వివరాల మేరకు బేతాపల్లి గ్రామానికి చెందిన చిన్న ఓబన్న అనే వ్యక్తి వ్యక్తిగత కారణాలతో పురుగులమందుసేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి పిమ్మట మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించారు. అదేవిధంగా అబ్బేదొడ్డి గ్రామంలో రూపేష్‌కుమార్ అనే వ్యక్తి పాముకాటుకు గురికావడంతో అతన్ని స్థానిక చికిత్స అనంతరం జిల్లా కేంద్రానికి తరలించారు. ఆయా సంఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎయిడ్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


జిల్లా వైద్యాధికారి మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో ప్రాణాంతకమైన ఎయిడ్స్ తదితర వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ అనుపమజేమ్స్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే పేరిటి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె కండోం వల్ల ఉపయోగం, ఎయిడ్స్ నివారణ చర్యలు, క్షయవ్యాధి, తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప, డాక్టర్ యల్లారాముడు, సూపర్‌వైజర్ వెంకటేశులు, దేవదాస్, సంస్థ మేనేజర్ రమేష్, సందీప్, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రధాన కార్యదర్శిని సన్మానించిన ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి


జయరామప్పను సన్మానిస్తున్న దృశ్యం

అమరాపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట ఆర్.జయరామప్పను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామిలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర టిడిపి పార్టీ ఆదేశాల మేరకు ప్రశంసాపత్రాన్ని అందచేశారు. మన టిడిపి యాప్ ద్వారా వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను టిడిపి ప్రతిపక్షంలో వున్న సమయంలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో విశేషంగా పనిచేసి అత్యధిక ర్యాంకులు వచ్చిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను అందచేసి వారిని అభినందించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సిలు జయరామప్పను సన్మానించారు.

## ఉత్సాహంగా వినాయక నిమజ్జనం

విడపనకల్లు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో వాడవాడలా ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథులను నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం వైభవంగా జరిగింది. వాహనాలపై వినాయకుని విగ్రహాలను ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ముందు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, బాణసంచా, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వినాయకుని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడికి చేర్చారు. ఊరేగింపు ఆద్యంతం రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ ఖాజాహుసేన్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆసుపత్రిలో గర్భవతులకు భోజన సౌకర్యం

గుత్తి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త


గర్భవతులకు భోజనం అందచేస్తున్న ఎమ్మెల్యే జయరాం

గుత్తి ప్రభుత్వాసుపత్రిలో ప్రతి శుక్రవారం గర్భవతులకు భోజనం అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, గుత్తి ఇన్‌చార్జ్ నారాయణలు వారికి భోజనాన్ని అందించారు. ఎమ్మెల్యే తల్లి శారద, సోదరుడు నారాయణస్వామి భార్య త్రివేణిల జ్ఞాపకార్థం గత కొన్ని నెలలుగా ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు కొనసాగిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వైద్యపరీక్షలకు వచ్చే గర్భవతులకు తమవంతు కర్తవ్యంగా భోజనం అందించడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

అగళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం పొలిమేరలో జూదమాడుతున్న 6 మందిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడుల జరిపి 6 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3100 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి - జెడ్‌పిటిసి

అగళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆర్డీటి భవనంలో ఈ నెల 17వతేదీన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు జెడ్‌పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశిబిరానికి హాజరైన వారికి బెంగుళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి తెలిపారు.

04ATP13_04ATP13.qxd 13-09-2024 PM 11:01 Page 1



# అమరాపురంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి

## - ఎన్‌టిఆర్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం





వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

వినాయకుని పూజల్లో పాల్గొన్న దృశ్యం

అమరాపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టిడిపి మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పే స్వామి శుక్రవారం సుడిగాలి పర్య టన చేశారు. ముందుగా శ్రీవరసిద్ధి వినాయక, హిందూ మహా గణపతికి నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. బస్టాండ్ ఆవరణలో గత తేదేపా హయాంలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ సుజల స్రవంతి వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు గురికావడంతో ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి కృషితో వాటర్‌ప్లాంట్‌ను మరమ్మతు చేయించి ప్రజలకు ఫ్లోరైడ్ రహిత నీటిని అందించేందుకు శుక్రవారం తిరిగి వాటర్‌ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయం సమీపంలో పావుగడ గంగాధర్ ఏర్పాటు చేసిన గంగా ఎంటర్‌ప్రైజస్ షాపును వారు ప్రారంభించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంలో విశేష పూజలు నిర్వహించారు.

అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి ఎద్దడి నివారణ కోసం బోర్ వేయించి సమృద్ధిగా నీరు పడడంతో తాగునీటి పథకాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమ ంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ ప్రత్యూష, తెలుగుదేశంపార్టీ నాయకులు, మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్య క్షులు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయ రామప్ప, టిడిపి యువ నాయకులు కెఎన్‌ఎం శివకుమార్, సురేష్‌యాదవ్, రాష్ట్ర ఒక్కలిగ సాధికారిక అధ్యక్షులు వివిఎం పాండురంగప్ప, యువ నాయ కులు నాగోనపల్లి మంజునాథ్, మారుతీప్రసాద్, దాదాపీర్, పా ర్లమెం ట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు రఘు, పట్టణాధ్యక్షులు నాగరాజ్, గొల్ల మార నపల్లి రామచంద్రప్ప, కుమారస్వామి, మాజీ ఎంపిపిలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు బంగారుపాళ్యం తిప్పే స్వామి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు చెన్నప్ప, మాజీ ఎంపిటిసిలు శివకు మార్, లింగరాజు, తమ్మడేపల్లి చంద్రపన, నియోజకవర్గం బిసి కార్యదర్శి గురు సిద్ధప్ప, ఉపార్లపల్లి శివకుమార్, పరమేశ్వర, దాసరి సాధికారిత కమిటీ సభ్యులు రవి, ఎంపిటిసి ఓంకార్‌స్వామి, చంద్రశేఖర్‌గుప్తా, కెంకెర తమ్మ రాయప్ప, శివలింగప్ప, యంజారప్ప, చెన్నబసప్ప, స్టూడియో హనుమం తు, వీరలింగప్ప, చంద్రశేఖర్‌గౌడ్, నిరంజన్, గుజ్జారప్ప, మాజీ సర్పం చులు ప్రకాష్, పాండురంగప్ప, చంద్రప్ప, మాజీ డీలర్ శ్రీనివాస్, రాజప్ప, శివన్న, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కృష్ణమూర్తి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం - ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మినారాయణమ్మ



పౌష్టికాహార మాసోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తున్న దృశ్యం



ఆకట్టుకున్న ఆహార పదార్థాల ప్రదర్శన

పామిడి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యమని అందువల్ల ప్రతి ఒక్కరూ పౌష్టికా హారాన్ని తీసుకుంటూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ లక్ష్మినారాయణమ్మ పిలుపునిచ్చారు. మం డల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో అంగన్వాడి కార్యకర్త విజయ కుమారి,పామిడి దుర్గమ్మగుడి అంగన్‌వాడి కేంద్రం-2 నందు అంగన్‌వాడి కార్యకర్త జే,ఎల్ నారాయణమ్మ ఆధ్వర్యంలో పౌష్టికా హార మాసోత్స వాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూప ర్‌వైజర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యాల పరిరక్షణకు కృషి చేస్తోందన్నారు.గర్భవతులు,బాలింతలు ఆకుకూరలు,కాయగూ రలులతో పాటు అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుంటూ చిరుధాన్యాలు మొలకెత్తిన గింజలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు.

ఆరేళ్ల లోపు పిల్లలకు ప్రతి నెల తప్పకుండా బరువు వేయిం చాలని తక్కువ బరువు ఉన్నటువంటి పిల్లలకు మహిళకు అంగన్‌వాడి కార్య కర్తలు బలవర్ధ కమైనా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.హెల్త్ సూప ర్‌వైజర్ శ్రీరాం రెడ్డి మాట్లాడుతూ ఆకుకూరలు,ఆకుకూర,గోంగూర, మున గాకు, బచ్చలి కూరల్లో ఎక్కువ పోషక పదార్థాలు ఉంటాయని, జామపండు ఆరోగ్యానకు మంచిదని అందులో సి విటమిన్ ఉంటుందన్నారు.అంగన్‌వాడి కార్యకర్తలు నారా యణమ్మ,విజయకుమారి మాట్లాడుతూ గర్భవతులు ఎక్కువగా సెల్‌ఫోన్,టివి చూడకూడదని తెలిపారు.చెక్కరతో కూడిన పదార్థా లను తినకుండా చిరుధాన్యాలు కొర్రలు, సజ్జలు,రాగులు వాడాలని సూచించారు.బయట పదార్థాలను దూరంగా ఉం టూ ఇంటిలో వండిన ఆహార పదార్థాలు తిన్నాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలల్లో అందించే కిట్స్ బియ్యం, బ్యాళ్లు,ఆయిల్, కోడిగ్రుడ్లు, పాలు ఇంటి సభ్యులు వాడ కుండా కేవలం బాలింత లకు,గర్భవ తులకు మాత్రమే వాడాలంటూ పౌష్టికా హార మాసోత్సో వం ప్రాము ఖ్యతను వివరిం చారు. అనంతరం అయా అంగన్ వాడీ కేంద్రాల్లో లభించే ఆహార పదా ర్థాలను ప్రదర్శించటం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో హెల్త్‌హెచ్ ఎ చం ద్రశేఖర్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు వసంతకు మారి,మాబున్నీ, పద్మావతి, చంద్రవేణి,ఆయా లక్ష్మిదేవి,బాలిం తలు,గర్భవతులు,తదితరులు పాల్గొన్నారు.

# సంచారజాతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సంచారజాతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బీరప్ప గుడి కళ్యాణమండపంలో సంచారజాతుల సమ్మేళన సభను వై.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంచారజాతులు ఎన్నోఏళ్లుగా అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దృష్టికి వారి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా నని హామి ఇచ్చారు. పట్టణంలో ఇంటి స్థలం లేని వారికి పట్టాలు మం జూరు చేయడంతో పాటు స్థలాలు వున్న వారికి గృహాలు నిర్మించి ఇస్తా మన్నారు. అంతకుముందు సంచారజాతుల జాతీయ కో ఆర్డినేటర్ శ్రీనివా స్‌సిపిరిశెట్టి మాట్లాడుతూ సంచారజాతులను రాజ్యాంగం మూడవ షెడ్యూ ల్‌లో చేర్చి 10 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. అలాగే అట్రాసిటి చట్టాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడుయాదవ్, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు, సంచారజాతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, ఎంబిసి కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ జోగి వెంక టేష్, బిజెపి నాయకులు రామాంజినేయులు, ఎమ్మెల్యే సోదరులు గుమ్మ నూరు నారాయణస్వామి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భాగవతులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి



పాపంపల్లిలో ఆధ్యాత్మిక ప్రవచనాలును బోధిస్తున్న భాగవతులు

ఆత్మకూరు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

రాయలసీమ ప్రాంతంలో ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధిస్తున్న భాగవతులను గుర్తించి వారికి సామాజిక భద్రతా పథకం ద్వారా పింఛన్‌ను అందజేయాలని రాయసీమ భక్త సమాజం మీడియా సమన్వయకర్త బాలకృష్ణారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాం తంలో మొత్తం 20 భాగవత భక్త సమాజములు ఉన్నాయన్నారు. ఇందులో 5000 మంది భాగవతులు ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇస్తూ భాగవత ధర్మ ప్రచార వ్యాప్తి చూస్తూ సమాజంలో ధార్మిక చైతన్యం నింపుతున్నా రన్నారు. రామా యణం, భాగ వతం,మహాభారతం పఠనం చూస్తూ ధార్మిక చైతన్యం కలిగించడం నిత్యకృత్యంగా చేపట్టాతున్నారన్నారు.ప్రతి ఒక్కరూ ఆధా త్మిక భావాలు అలవర్చు కోవాలని,వారికి భక్తి మార్గంలో నింపేందుకు కృషి చేస్తు ంటారని తెలిపారు.నేటి నాగరిక సమాజంలో హిందూ సంస్కృతి, సంప్ర దాయాలు సన్నగిల్లకుండా భాగవతం, రామాయణం పఠనం ద్వారా అందరిని చైతన్య పరచడం భాగవతుల ప్రధాన లక్ష్యమన్నారు.సమాజ హితం కోసం కృషిచేస్తున్న భాగవతులకు కళాకారుల కింద పింఛన్ అందజేయాలని ప్రభుత్వాన్ని,ప్రభుత్వ ఆధికారులను కోరారు. భాగవతుల పింఛన్ అర్హుత దిశగా ప్రజా ప్రతినిధులు, అధికా రులు,స్వచ్ఛంద సంఘాలు, మేధావులు, సామాజిక విశ్లేషకులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఎక్కడ భాగవత పఠనం జరుగు తున్న, సత్సంగం జరుగుతున్న స్వ చ్ఛందంగా సమావేశాలకు హాజరువుతారని, అలాంటి వారికి కళాకారుల పింఛన్ అందజేయా ల్సిన అవసరం ఉందని, ఈ విషయంను ప్రభుత్వం గుర్తిం చాలని కోరారు.ఈ కార్యక్ర మంలో రాయలసీయ మీడియా ఇన్‌ఛార్జ్ బాలకృష్ణరెడ్డి, రేనాటి నాగేశ్వర్‌రెడ్డి, నారాయణస్వామి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలను-మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



సచివాలయం సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎంపిడిఓ



తోపుదుర్తిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ

ఆత్మకూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని సనప,మదిగుబ్బ,బి,యాలేరు,తోపుదుర్తి గ్రామాల్లో గల సచివాలయాలను,మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్ర వారం ఆత్మకూరు మండల ఎంపిడిఓ శివశంకర్ ఆకస్మిక తనికీ చేశా రు.ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ ఈ సేవ గురించి సచివాల యం సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు, సల హాలను అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సచివాలయాల్లో విధు లు నిర్వహించే సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతగా పనిచేయాలని ఎంపిడిఓ శివశంకర్ అన్నారు.అనంతరం తోపుదుర్తిలోని ప్రభుత్వ హైస్కూ ల్‌లో విధ్యార్థులకు ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీ లించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను విధ్యార్థులతో అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ఎంపిడిఓ మాట్లాడుతూ విద్యాభ్యాసంలో ముందుండి పాఠశాలకు తల్లిదండ్రులుకు మంచిపేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు మిగులు ప్లాట్లు కేటాయించాలి

## - కొడిమి జర్నలిస్టు కాలనీలో దురాక్రమణలు అడ్డుకోవాలి



ఎస్‌పికి వినతిపత్రం అందచేస్తున్న జర్నలిస్టులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలంలోని కొడిమి జర్నలిస్టు కాలనీలో దురాక్రమణలు జరుగుతున్నాయని, వాటిని అడ్డుకొని అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు పట్టాలు కేటాయించాలని ఏపియుడబ్ల్యుజె అనంతపురం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. కొడిమి జర్నలిస్టు కాలనీలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ నేతలు, సీనియర్ జర్నలిస్టులు, కాలనీకి చెందిన జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంలో యూనియన్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. కాలనీలో 198 ప్లాట్లలో ఎన్ని ప్లాట్లు ఖాళీగా వున్నాయన్న వివరాలను యూనియన్ పరంగా, మండల రెవెన్యూ అధికారుల పరంగా సేకరించి మిగులు ప్లాట్లను సీనియర్ జర్నలిస్టులకు దక్కేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం - జిల్లా ఎస్‌పి జగదీష్ హామీ :** కొడిమి జర్నలిస్టుల కాలనీలో జరుగుతున్న దురాక్రమణలు, కాలనీలో తాగునీటి మోటర్ల వైర్లు కట్ చేయడం, పైపులు ధ్వంసం చేయడంపై యూనియన్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ నేతృత్వంలో జర్నలిస్టులు ఎస్‌పి జగదీష్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. కాలనీలో దురాక్రమణలు జరగకుండా చూడాలని, కాలనీలో రాత్రి వేళల్లో తాగునీటి బోర్ల వైర్లు కటింగ్ చేయడం, పైపులు ధ్వంసం చేస్తున్న వారిపై నిఘా వుంచి చర్యలు తీసుకోవాలని ఎస్‌పిని కోరారు. దీనికి ఎస్‌పి జగదీష్ స్పందిస్తూ కొడిమి జర్నలిస్టు కాలనీలో దురాక్రమణలు చేస్తున్న వారిపై, తాగునీటి బోర్ల వైరు కట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, సీనియర్ నేతలు చౌడప్ప, ప్రభాకర్‌నాయుడు, మార్కండేయులు, కెపి కుమార్, రామాంజినేయులు, ఎన్.జయరాములు, లోక్‌రాజ్, పూలశెట్టి చలపతి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లకు శిక్షణ




మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు కె.పుల్లారెడ్డి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నగరంలో కమలానగర్‌లోని అపుస్మా జిల్లా కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం అపుస్మా జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కె.పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.చంద్ర మా ట్లాడుతూ...ఈనెల 15న (ఆది వారం) జిల్లా కేంద్రంలో గుత్తి రోడ్డులోని మాంటిస్సోరి లైట్ పాఠశాలలో ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్స్ కరస్పాం డెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్ హాజరవుతున్నారన్నారు. కావు న ఈ శిక్షణ కార్యక్ర మానికి ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమ ంలో అపుస్మా హనరబుల్ ప్రెసిడెంట్ నాయుడు, జిల్లా కోశాధికారి ఇక్బాల్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, స్టేట్ కన్వీనర్ నాగరాజు, శశిభూ షణ్, సూర్యనారాయణరెడ్డి, రవిశంకర్ ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన తహశీల్దార్



ఎమ్మెల్యే పరిటాల సునీతకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న తహశీల్దార్

అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం రూరల్ మండల తహశీల్దార్‌గా నియమితులైన మోహన కుమార్ శుక్రవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

## - ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ప్రజల సమ్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని బోడాయిపల్లి, వెలమకూరు, ఆలూరు గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గ్రామసభల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరిం చాలని ఆయన సూచించారు. ఈ గ్రామసభల్లో ఎంపిడిఓ రంగారావు, ఎంఇఓ నాగరాజు, ఇఓఆర్‌డి జిలాన్ బాష, ఆయా శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ అనంత వైపు అడుగులు వేయాలి

## - నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ శ్రీహరిబాబు




మాట్లాడుతున్న అడిషనల్ కమీషనర్ శ్రీహరిబాబు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం నగరపాలక సంస్థలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమం అడిషనల్ కమీషనర్ శ్రీహరి బాబు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి అధ్యక్ష తన నిర్వహించారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 1వతేదీ వరకు జరగాల్సిన ప్రతి కార్యక్రమం గురించి సమీక్ష నిర్వహించారు. దాదాపు రెండు వారాల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేసి ఇందులో చేయి చేయి కలిపి స్వచ్ఛత అనంత వైపు అడుగు వేయాలని కోరారు. ప్రతి కార్యక్రమం ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. తద్వారా అనంతపురం స్వచ్ఛభారత్ ర్యాంకింగ్‌లో మెరుగైన స్థానం సంపాదించడానికి దోహద పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైద్య విద్య ప్రైవేటీకరణను ఆపాలని నిరసన



నిసరన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నగరంలో టవర్‌క్లాక్ వద్ద శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, జిల్లా అధ్యక్షులు సిద్దు, నగర అధ్యక్షులు భీమేష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో నూత న ప్రభుత్వం విద్యా వ్యాపారికర ణకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా విద్యలో అత్యున్నతమై నటువంటి వైద్య విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలనే మూసివేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని, ఈ విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు సోము, శశికుమార్, వినోద్ కుమార్, చంద్ర, శివ, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



వృద్ధులకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నగరంలో రామ్ నగర్‌లోని నారాయణ పాఠశాలలో వృద్ధుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులతో కలిసి సురక్ష ఆశ్రమానికి వెళ్ళి వారికి దుప్పట్లు, తినుబండరాలు, పండు, తదితర వాటిని అందజేశారు. ఏజిఎం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ...బాల్యం నుండి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా నైతిక విలువలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురెడ్డి, ఏవో నయాజ్ అహ్మద్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 17 నుండి స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 17 వతేదీ నుండి స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పంచా యతీ కార్యదర్శి గీత తెలిపారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేం దుకు శుక్రవారం ర్యాలీ చేపట్టా రు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగిందని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం శ్రీదేవి, డిజిటల్ అసిస్టెంట్ దాదు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానానికి కూరగాయల తరలింపు



తరలించేందుకు సిద్ధంగా వున్న కూరగాయలతో రమణారెడ్డి

యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని రాయల చెరువు గ్రామం నుండి శ్రీశైలంలో వెలసిన శ్రీభ్రమ రాంబ మల్లి కార్జునస్వామి దేవస్థానానికి శుక్రవారం రైతులు కూరగాయలను వాహనంలో తరలించారు. ప్రతి ఏడాది చందన లక్షుంపల్లి గ్రామానికి చెందిన రైతు రమణారెడ్డి తన తోటి రైతులతో కలిసి ఇలా వివిధ దేవస్థానాలకు కూరగాయలను తరలిస్తారని ఇలా పది సంవత్సరాల నుండి అందచేయడం జరుగుతోందన్నారు. గత ఏడాది తిరుమల తిరుపతి దేవస్థానంకు భారీ వాహనంలో కూరగాయలను తరలిం చినట్లు రైతులు తెలిపారు. మిర్చి, టమోట, దోస, వంకాయ, కరివేపాకు. తదితర కూరగాయలతో పాటు ఆకుకూరలను కూడా తరలించారు. స్థానికం గా వున్న తాడిపత్రి, యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలకు కూరగాయలు పంపిణీ చేసిన అనంతరం భారీ వాహనంలో శ్రీశైలంకు కూరగాయలను తరలించారు. రైతు రమణారెడ్డికి తమ్మినేని సత్యనారాయణ, బనగానపల్లి నరసింహులు, హిందూస్థాన్ పెట్రోలియం వారు సహకరించినట్లు ఆయన తెలిపారు.

# కదిరి ఆర్టీఓగా జే శ్రీనివాసులు



ఆర్టీఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

కదిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త : కదిరి రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి (రవాణాశాఖ) జే శ్రీనివాసులు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాసులు మే నెల 1993లో జూనియర్ అసిస్టెంట్‌గా రవాణాశాఖలో చేరారు. 2003లో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది రాయల సీమలోని వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో డిప్యూటీ ట్రాన్స్‌ఫోర్ట్ కార్యాలయంలో పరిపాలనా అధికారిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ప్రభుత్వం బదిలీలు, పదోన్నతలు కల్పించ డంతో కదిరి ఆర్టీఓగా పదోన్నతిపై బాధ్యతలు చేపట్టారు. రీజనల్ ట్రాన్స్ ఫోర్ట్ మొదటి అధికారిగా బాధ్యతలు చేపట్టడం చిరస్థాయిగా నిలిచిపోతుంది. స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో ఒక మోటారు వాహనాల అధికారి, ఇద్దరు అసిస్టెంట్ మొటారు వెహికల్ అధికారులు, ఒక పరిపాలన అధికారి, ఒక సీనియర్ అసిస్టెంట్ ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఆర్టీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ... మొట్టమొదటిసారిగా కదిరి ఆర్టీఓగా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనపేరు కొన్ని రోజులు పాటు ఈ ప్రాంత వాసులకు గుర్తుండేలా విధులు నిర్వర్తిస్తా నన్నారు. ప్రభుత్వానికి రవాణా శాఖకు సిబ్బంది సమన్వయంతో మంచి పేరు తీసుకువస్తానన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆర్టీఓకు ఎంవిఐ వరప్రసాద్, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వరద బాధితుల కోసం విరాళాలు అందజేత



జెసికి డిడిని అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏపిలోని వరద బాధితుల సహాయర్థం ముఖ్యమంత్రి సహాయనిధికి ఏడు రోజులు సేకరించిన విరాళాలు రూ. 51,123ల డిడిని ఏపిసి ఎం-ఆర్ఎఫ్ పేరిట తీసి దాన్ని కళ్యా ణదుర్గం ఆర్డీవో డా.రాణి సుష్మిత ద్వారా శుక్రవారం జెసి శివనారాయణ శర్మకు అందజేశామని ప్రిన్సిపల్ డా.డి.జయరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ పివో డా.కె.శ్రీధర్, పురుషోత్తం, సోసియా, కె.రవశంకర్, వాలంటీర్లు సాయిరాం, మల్లి, కార్తీక్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే అనంతకు శుభాకాంక్షలు



మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని శుక్రవారం ఆ పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌గౌడ్‌తో పాటు పలువురు ఈడిగ కుల స్తులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్ కమార్‌గౌడ్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టం కోసం శ్రమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, నాగేంద్ర, మహేష్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17, 18న మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం - ఎంఇఒ

యాడికి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈ నెల 17,18 తేదీల్లో మండల పాఠశాల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఇఒ కాశెప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 17న బాలురకు. 18న బాలికలకు ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్, అథ్లెటిక్స్ నిర్వహిస్తామని క్రీడల్లో పాల్గొనదలచిన వారు పాఠశాల స్టడీ సర్టిఫికెట్లను ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలతో హాజరు కావాలని ఎంఇఒ, మండల కో ఆర్డినేటర్, మండల పిఇటిలు తెలిపారు. పోటీల అనంతరం ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఎంఇఒ తెలిపారు.